సాక్షి ఏలూరు

ఆదివారం | 10 | డిసెంబర్ | 2023



పోటెత్తిన మద్ది క్షేత్రం

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి క్షేత్రంలో కార్తీక మాసోత్సవాలకు భక్తులు పోటెత్తారు. ఒక్కరోజు ఆదాయం రూ.3.65 లక్షలు వచ్చింది.



ఇల వైకుంఠం

ద్వారకాతిరుమల: చినవెంకన్న క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం, శనివారం కావడంతో వేలాదిగా తరలివచ్చారు. దీంతో క్షేత్రంలో అన్ని విభాగాలు కిక్కిరిశాయి.



శ్రీవారి పథకాలకు విరాళం

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చిన వెంకన్న దేవస్థానంలో పలు పథకాలకు ఎస్.రాజ్‌కుమార్ (హైదరాబాద్) దంపతులు రూ.2.50 లక్షలు విరాళంగా అందజేశారు.

న్యూస్‌రీల్

క్షీరారామంలో మంత్రి రోజా పూజలు



మంత్రి రోజాను సత్కరిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయాన్ని పర్యాటక శాఖ మంత్రి రోజా శనివారం సందర్శించారు. ముందుగా ఆమెకు ఆలయ అధికారులు మర్యాదపూర్వక స్వాగతం పలికారు. ఆలయంలో గణపతి పూజ చేసిన అనంతరం క్షీరారామలింగేశ్వరస్వామి, జనార్దనస్వామి, లక్ష్మీపార్వతి అమ్మవార్లను ఆమె దర్శించుకుని కార్తీక దీపాలు వెలిగించారు. స్వామి అభిషేక మండపంలో పండితులు వేద ఆశీర్వచనం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శుక్రవారం అమరావతి అమరేశ్వరస్వామిని దర్శించుకుని శనివారం దాక్షారామం, సామర్లకోట పంచారామాలను దర్శించుకుని ఇక్కడకు వచ్చానన్నారు. ఇక్కడ నుంచి భీమవరం వెళతానన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఈ ఆలయానికి వచ్చానని, ఇప్పుడు మంత్రిగా స్వామిని దర్శించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి మరో 30 ఏళ్లపాటు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగాలని స్వామివారిని కోరుకున్నట్టు చెప్పారు. తిరుమల తిరుపతిలో అన్నదానంపై వస్తున్న కామెంట్లు తలాతోక లేకుండా సోషల్ మీడియాలో చేస్తున్న ఫేక్ న్యూస్‌లన్నారు. ఆలయంలో సామాన్యుడికి ఉచిత దర్శనం సక్రమంగా అందించాలనే ఉద్దేశంతో బ్రేక్ దర్శనాలు ఉదయం 10 గంటలకు ఏర్పాటుచేస్తున్నారని చెప్పారు. పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరిగోపాలరావు, దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు యడ్ల తాతాజీ, ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఈఓ యాళ్ల సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

11న నూజివీడులో 'జగనన్నకు చెబుదాం'



వై.ప్రసన్న వెంకటేష్, కలెక్టర్

నూజివీడు: పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 11న ప్రజాసమస్యల పరిష్కారం నిమిత్తం జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లాస్థాయి అధికారులంతా పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. అలాగే అదేరోజు జిల్లాలోని అన్ని డివిజనల్, మున్సిపల్, మండలస్థాయి కార్యాలయాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహించాలని ఆదేశించారు.

మావుళ్లమ్మ దర్శనం నిలిపివేత



గర్భగుడిని మూసివేసిన దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): 60వ వార్షిక మహోత్సవాల కోసం భీమవరం మావుళ్లమ్మవారి దేవస్థానంలో గర్భగుడిని శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జునశర్మ ఆధ్వర్యంలో కళాపకర్షణ జరిపి మూసివేశారు. తిరిగి ఈనెల 28న ఉదయం 11 గంటలకు కళాన్యాసం జరిపి అమ్మవారి మూల విరాట్ దర్శనం పునః ప్రారంభమవుతుందని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు. వచ్చే నెల 13 నుంచి అమ్మవారి వార్షిక మహోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు, ధర్మకర్తలు ముత్యాల రామారావు, రామాయణం సత్యనారాయణ, మావూరి సుందరరావు పాల్గొన్నారు.

మన్యంలో ఆరోగ్య భాగ్యం

ప్రజారోగ్యమే పరమావధి

- ఏజెన్సీ ప్రాంతంలో వైద్యసేవలు భేష్
- అందుబాటులో అనుభవజ్ఞులైన వైద్యులు
- అత్యాధునిక పరికరాలతో ఆరోగ్య పరీక్షలు
- నవజాత శిశువులకు ప్రత్యేక యూనిట్
- పూర్తిస్థాయిలో సాంకేతిక సిబ్బంది నియామకం



బుట్టాయగూడెంలో నవజాత శిశువు యూనిట్‌లో సేవలు అందిస్తున్న డాక్టర్లు



బుట్టాయగూడెం సీహెచ్‌సీలో వైద్యం పొందుతున్న రోగులు

బుట్టాయగూడెం: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా, వైద్యరంగాలకు పెద్దపీట వేస్తున్నారు. నాడు–నేడులో ప్రభుత్వాస్పత్రులను అభివృద్ధి చేయడంతో పాటు పూర్తిస్థాయిలో వైద్యసేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. కార్పొరేట్‌కు దీటుగా అత్యాధునిక వసతులు కల్పిస్తున్నారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో నాణ్యమైన వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. దీనిలో భాగంగా పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలోని కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలో రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలు (సీహెచ్‌సీ), 15 ప్రభుత్వాస్పత్రులను అభివృద్ధి చేశారు. బుట్టాయగూడెం, పోలవరం మండలాల్లోని సీహెచ్‌సీల్లో అత్యుత్తమ వైద్యసేవలు అందించేలా బలోపేతం చేశారు. అనుభవం ఉన్న వైద్యులను నియమించడంతోపాటు అత్యాధునిక వైద్య పరికరాలను సమకూర్చారు. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

76 రకాల ఆపరేషన్లు : బుట్టాయగూడెం సీహెచ్‌సీలో 76 రకాల శస్త్రచికిత్సలను చేస్తున్నారు. గతంలో చికిత్స కోసం ఏజెన్సీ ప్రజలు ఏలూరు, విజయవాడ, రాజమండ్రి వంటి ప్రాంతాలకు పరుగులు తీయాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇక్కడే పలురకాల ఆపరేషన్లు, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేస్తున్నారు. నేత్ర, దంత, ఫిజియోథెరపీ వైద్య సేవలు కూడా అందిస్తున్నారు.

అత్యాధునిక వైద్య పరికరాలు

గతంలో ఆస్పత్రులు అలంకారప్రాయంగా ఉండగా.. ఇప్పుడు అత్యాధునిక పరికరాలతో వైద్యసేవలు అందిస్తున్నాయి. బుట్టాయగూడెం సీహెచ్‌సీలో అత్యాధునిక పరికరాలను సమకూర్చారు. 3 పార్ట్ హెమటాలజీ ఎనలైజర్, బయోకెమిస్ట్రీ ఎనలైజర్, ఎలక్ట్రోలైట్ ఎనలైజర్‌లు అందుబాటులోకి వచ్చాయి.

63 రకాల పరీక్షలు : సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో 63 రకాల వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారు. లివర్ ఫంక్షన్ టెస్ట్ (ఎల్‌ఎఫ్‌టీ), రీనల్ ఫంక్షన్ టెస్ట్ (ఆర్‌ఎఫ్‌టీ), కంప్లీట్ బ్లడ్ పిక్చర్ (సీబీపీ), లిపిడ్ ప్రొఫైల్, ఎలక్ట్రోలైట్ ఎనాలసిస్(సోడియం, పొటాషియం లెవల్స్), బ్లడ్ షుగర్ వంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. జ్వరపీడితులకు మలేరియా, టైఫాయిడ్, డెంగీ పరీక్షలు చేస్తున్నారు. గర్భిణులకు హెచ్‌ఐవీ, హెపటైటిస్–బి, హెపటైటిస్–సి, బ్లడ్ గ్రూపింగ్, వీడీఆర్ఎల్, క్షయ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

స్థానికంగానే శస్త్రచికిత్సలు



సీహెచ్‌సీలో సుమారు 76 రకాల శస్త్రచికిత్సలు చేస్తున్నాం. 24 గంటల నొప్పి, హెర్నియాతో పాటు పలురకాల శస్త్రచికిత్సలను బయట ప్రాంతాలకు రిఫర్ చేయకుండా ఇక్కడే చేస్తున్నాం. ఆరోగ్యశ్రీలో కూడా అవసరమైన శస్త్రచికిత్సలు చేస్తున్నాం.

– ఎస్.హేమంత్‌కుమార్, శస్త్రచికిత్స నిపుణుడు, బుట్టాయగూడెం

మెరుగైన సేవలందించేలా..



ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా కృషి చేస్తున్నాం. సీహెచ్‌సీలో అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారు. మందులు, అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వైద్యం అందించడమే లక్ష్యం.

– బి.వసుంధర, సీహెచ్‌సీ ఇన్‌చార్జి సూపరింటెండెంట్, బుట్టాయగూడెం

సేవలు బాగున్నాయి



నేను హైబీపీ, తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ బుట్టాయగూడెం ఆస్పత్రిలో చేరాను. నాలుగు రోజులపాటు మంచిగా వైద్యసేవలు అందించారు. ప్రస్తుతం నేను రికవరీ అయ్యాను. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసేవలు చాలా బాగున్నాయి.

– జాలపర్తి నాగేశ్వరరావు, జ్వరపీడితుడు, బుట్టాయగూడెం

లోక్ అదాలత్‌తో సత్వర పరిష్కారం



ప్రమాద బీమా కక్షిదారునికి పరిహారం అందిస్తున్న న్యాయమూర్తులు

ఏలూరు (టూటౌన్): కేసుల సత్వర పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని రెండో జిల్లా జడ్జి పి.మంగాకుమారి కోరారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కోర్టులున్న అన్ని ప్రదేశాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మంగాకుమారి మాట్లాడుతూ జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందించే ఉచిత సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ సమావేశంలో పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్‌పర్సన్ ఎ.మేరీగ్రేస్ కుమారి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కేకేవీ బుల్లికృష్ణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పీడీ ప్రసాద్, ప్రభుత్వ న్యాయవాది బీజే రెడ్డి, పీపీ కోనే సీతారాం, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

1,957 కేసుల పరిష్కారం : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,957 కేసులను పరిష్కరించారు. 139 సివిల్ కేసులు, 111 వాహన ప్రమాద బీమా కేసులను రాజీ చేశారు. రూ.7 కోట్ల 37 లక్షల 35 వేలను కక్షిదారులకు పరిహారంగా చెల్లించారు. పరిష్కారమైన వాటిలో 1,572 క్రిమినల్, 135 ప్రీ లిటిగేషన్ కేసులు ఉన్నాయి.

సర్వం శివోహం.. లక్ష దీపోత్సవం

పాలకొల్లు సెంట్రల్ : పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయం (క్షీరారామం)లో కార్తీకమాసాన్ని పురస్కరించుకుని లక్ష దీపోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) దంపతులు దీపాలంకరణను ప్రారంభించారు. ఆలయ ప్రాంగణం, ప్రాకారం చుట్టూ, వెనుక భాగంలో భక్తులు దీపాలు వెలిగించారు. శివలింగం, గణపతి ఆకృతుల్లో దీపాలంకరణ ఆకట్టుకుంది. ఆలయంలో క్షీరారామలింగేశ్వరస్వామి, జనార్దన స్వామి, లక్ష్మీపార్వతి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. వైఎస్సార్ సీపీ నేత యడ్ల తాతాజీ, ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఈఓ యాళ్ల సూర్యనారాయణ, ట్రస్టుబోర్డు సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



ఆలయ ప్రాంగణంలో దీపాలంకరణలు



ప్రత్యేక అలంకరణలో క్షీరారామలింగేశ్వరస్వామి

ఉదారంగా పంట నష్టం అంచనాలు

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: పంట బాగా పండి చేతికొచ్చే వేళ మిచాంగ్ తుపాను రైతులను దెబ్బతీసిందని, పంట నష్టం అంచనా వేసే క్రమంలో అధికారులు ఉదారంగా వ్యవహరించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం తణుకు నియోజకవర్గ పరిధిలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏ ఒక్క రైతూ ఇబ్బంది పడకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేసి డబ్బులు ఖాతాల్లో వేయాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. పంట నష్టం అంచనా వేసే సమయంలో రైతులకు మేలు చేసేలా వ్యవహరించాలన్నారు. పంట కోత ప్రయోగాలు పూర్తయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ వస్తుందని, కోతలు పూర్తికాని పంట ఉంటే బీమా వర్తింపజేసేలా చూడాలని ఆదేశించారు. రైతులు సమీపంలోని మిల్లులకు ధాన్యం తరలించవచ్చని, రైసుమిల్లర్లు ఇబ్బంది పెడితే ఉపేక్షించమని హెచ్చరించారు. ఇన్‌పుట్ సబ్సిడీ హెక్టారుకు రూ.17 వేలతోపాటు బీమా కూడా రాజీ లేకుండా చేయిస్తామని స్పష్టం చేశారు.

80 శాతం రాయితీతో విత్తనాలు

నారుమడులు దెబ్బతిన్న రైతులకు 80 శాతం రాయితీతో విత్తనాలు సరఫరా చేస్తామని మంత్రి కారుమూరి చెప్పారు. చంద్రబాబు హయాంలో తుపాన్లు ఏర్పడ్డ సమయంలో నిధుల కేటాయింపులో తీవ్ర జాప్యం ఉండేదని, అయితే సీఎం జగన్ తుపాను ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున నిధులు అందించారన్నారు. మురుగు, పంట కాలువలు, డ్రెయిన్ల అభివృద్ధికి అధికారులు ముందస్తు ప్రణాళికలకు అనుగుణంగా టెండర్ ప్రక్రియలు పూర్తిచేయాలని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆదేశించారు.

ఆరోగ్యశ్రీ సేవలకు తూట్లు

- రోగి నుంచి సొమ్ముల వసూలు
- తణుకులో కార్పొరేట్ ఆస్పత్రి నిర్వాకం



రోగి వద్ద రూ.5 వేలు కట్టించుకున్న బిల్లు

తణుకు అర్బన్: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా ఉన్నత వైద్యం అందించాలనే ప్రభుత్వ ఆశయానికి కొన్ని నెట్‌వర్క్ ఆస్పత్రులు గండి కొడుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకంలో శస్త్రచికిత్స చేయించుకున్నా డబ్బులు గుంజుతున్నాయి. ఇదే తరహా సంఘటన తణుకులో చోటుచేసుకుంది. బాధితురాలు తణుకు మండలం తేతలి గ్రామానికి చెందిన ఎస్‌టీ మహాలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. ఆమెకు కిడ్నీలో రాళ్లు ఉన్నాయని గతనెల 22న తణుకు రైల్వేస్టేషన్ రోడ్డులోని ఆపిల్ ఆస్పత్రికి వెళ్లగా వైద్యులు రెండు సార్లు శస్త్రచికిత్స చేయాలని సూచించారు. అయితే రెండు ఆపరేషన్లకు కలిపి మత్తు ఇచ్చేందుకు రూ.10 వేలు అవుతుందన్నారు. దీంతో ఆమె పట్టణానికి చెందిన ఐఎంఏ వైద్యుడిని సంప్రదించగా సొమ్ములు ఏమీ ఇవ్వాల్సిన అవసరం లేకుండానే గతనెల 24న ఆమెకు ఆరోగ్యశ్రీలో శస్త్రచికిత్స చేశారు. రెండోసారి శస్త్రచికిత్స కోసం ఆమె ఈనెల 6న మరలా ఆస్పత్రికి వెళ్లగా.. ఆపరేషన్ అవసరం ఉండదని, మందులతో నయమవుతుందని అక్కడి సిబ్బంది అన్నారు. అయితే మొదటిసారి ఆపరేషన్ చేసిన సమయంలో వేసిన ట్యూబు (స్టంట్) తీసేందుకు రూ.5 వేలు ఇవ్వాలని అడిగారు. దీంతో ఆమె రూ.5 వేలు చెల్లించి ట్యూబు తీయించుకున్నారు. దీనిపై ఆస్పత్రి ప్రతినిధి బ్రహ్మాజీని వివరణ కోరగా ట్యూబు తీయించుకునేందుకు మరలా ఆరోగ్యశ్రీ వార్డులో చేరాలని, అప్రూవల్ వచ్చేందుకు మూడు రోజులు సమయం పడుతున్న కారణంగా ఈ రకంగా డబ్బులు తీసుకుని చేస్తున్నట్టు చెప్పారు. అలాగే ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదని, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే ఉన్నతాధికారులకు తెలియజేస్తానని అన్నారు.

11న అప్రెంటీస్ మేళా

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈనెల 11న కేంద్ర నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్టు ఐటీఐ కళాశాల ప్రధానాధి కారి పి.రజిత ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే మేళాలో చెన్నై, తెలంగాణ, ఏలూరు జిల్లాలోని ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ పాస్, ఫెయిల్ అయిన అభ్యర్థులతో పాటు ఐటీఐ డిప్లొమా లేదా ఏదైనా వృత్తి విద్య కోర్సు చేసిన వారు అర్హులని, అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లు, ఐడీ ప్రూఫ్, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫొటోలతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు ఫోన్ 08812 230269లో సంప్రదించాలని కోరారు.

వర్జీనియా రైతులకు అండగా ఉంటాం



రైతు సంఘం నాయకులతో మాట్లాడుతున్న ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు

జంగారెడ్డిగూడెం: మిచాంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన వర్జీనియా రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తానని పొగాకు బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని వేగవరం, తాడువాయి, మైసన్నగూడెం, ములగలంపల్లి, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో ఆయన ఆర్ఎం ఎం.ఆదిశేషయ్యతో కలిసి పర్యటించి దెబ్బతిన్న వర్జీనియా తోటలను పరిశీలించారు. బ్యారన్ ఒక్కింటికి సుమారు రూ.2 లక్షల వరకు పెట్టుబడులు పెట్టామని, భారీ వర్షాలతో పొలాల్లో నీరు నిలిచిపోవడం, ఇసుక మేటలు వేయడం వంటి కారణాలతో పంటను నష్టపోయామని రైతులు బోరుమన్నారు. నారు అందుబాటులో లేదని మరలా పంట వేయాలంటే ముందుగా పొలాలను సిద్ధం చేయాల్సి ఉందన్నారు. బ్యాంకుల నుంచి అదనపు రుణం, బోర్డు నుంచి సబ్సిడీపై ఎరువులు ఇప్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ఈడీ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పొగాకు రైతులు అధైర్యపడవద్దని, బోర్డు నుంచి అన్నిరకాల సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. అదనపు రుణం, సబ్సిడీపై ఎరువులు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. వర్జీనియా రైతు సంఘం నాయకులు ఘంటశాల గాంధీ, పరిమి రాంబాబు, కరాటం రెడ్డిబాబు, సత్రం వెంకట్రావు, వీవీఎస్ ప్రకాశరావు, వేలం కేంద్రం అధికారులు సురేంద్ర, శ్రీహరి తదితరులు ఉన్నారు.

కొయ్యలగూడెం మండలంలో..

కొయ్యలగూడెం: కొయ్యలగూడెం మండలంలోని పలుప్రాంతాల్లో పొగాకు బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు పర్యటించారు. దెబ్బతిన్న తోటలను పరిశీలించారు. వచ్చేవారం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించనున్నట్టు చెప్పారు. కొయ్యలగూడెం పొగాకు వేలం నిర్వహణ అధికారి గ్రేసీ మార్గరెట్ ఉన్నారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

ఏలూరు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08812-253723 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.

అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

- ★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
- ★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
- ★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
- ★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఉంగుటూరు	రూ. 755/-
కైకలూరు	రూ. 830/-
దెందులూరు	రూ. 860/-
ఏలూరు	రూ. 905/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పోలవరం	రూ. 655/-
నూజివీడు	రూ. 815/-
చింతలపూడి	రూ. 860/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

10-12-2023

వరి కోత యంత్రం అపహరించిన ఇద్దరి అరెస్టు

భీమడోలు : వరి కోత యంత్రాన్ని అపహరించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నట్లు భీమడోలు సీఐ బీబీ రవికుమార్, ఎస్సై చావా సురేష్‌కుమార్ చెప్పారు. శనివారం వారు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కురెళ్లగూడెంలో గత నెల 30వ తేదీ రాత్రి వరి కోత యంత్రం దొంగతనానికి గురైందని నెల్లూరుకు చెందిన యంత్రం యాజమాని షేక్ షాకీర్ అహ్మద్ ఈనెల 3వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. చింతలపూడి మండలం అల్లిపల్లి గ్రామానికి చెందిన కొల్లూరి అశోక్, కర్నాటి నవీన్ వరి కోత యంత్రాన్ని దొంగిలించినట్లు సాంకేతిక పరిజ్ఞానం సాయంతో గుర్తించి పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. చింతలపూడి మండలం



యంత్రం, నిందితులతో సీఐ బీబీ రవికుమార్, ఎస్సై చావా సురేష్‌కుమార్

అల్లిపల్లికి చెందిన కొల్లూరి అశోక్ వరి కోత యంత్రం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే యంత్రం తరచూ మరమ్మతులకు గురై నష్టాలు రావడంతో అప్పులపాలయ్యాడు. అప్పులు తీర్చలేక ఏదైనా వరి కోత యంత్రం దొంగిలించాలని నిర్ణయించుకుని తన స్నేహితుడైన కర్నాటి నవీన్‌తో కలిసి తణుకు, తాడేపల్లిగూడెం, భీమడోలులో గాలించారు. అలా కురెళ్లగూడెం శివారు పొలాల్లో కోత యంత్రాన్ని చూసి ఎవరూ లేని సమయంలో గత నెల 30వ తేదీ అర్ధరాత్రి మినీ వ్యాన్‌లో యంత్రాన్ని ఎక్కించి ద్వారకాతిరుమలలోని నిర్మానుష్య ప్రాంతంలో దాచారు. అక్కడ నుంచి వేరే ప్రాంతానికి తరలిస్తుండగా సమాచారం అందుకున్న భీమడోలు సీఐ బీబీ రవికుమార్ నిందితులిద్దరిని శనివారం అదుపులోకి తీసుకుని వారి నుంచి యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసును చేధించిన సీఐ బీబీ రవికుమార్, ఎస్సై చావా సురేష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సూరిశెట్టి శ్రీనివాస రావు, కానిస్టేబుల్ అబ్దుల్ మజీద్‌లను ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసరావు అభినందించారు.

బాలుడి చికిత్సకు రూ.10 లక్షల సాయం

భీమడోలు: అరుదైన బోన్‌మ్యారో వ్యాధితో బాధపడుతున్న ఓ బాలుడికి చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేయించి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు బాధిత కుటుంబాన్ని ఆదుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. సూరప్పగూడెం పంచాయతీ శివారు పాతూరుకు చెందిన ఆరేళ్ల బాలుడు కుమార్ హరి సూర్యాచందన్ కొంతకాలంగా బోన్‌మ్యారో వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యులను సంప్రదిస్తే చికిత్స కోసం రూ.10 లక్షల ఖర్చు అవుతుందని తల్లి పావనికి తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో భర్త మృతి చెందగా, పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆమె బిడ్డకు వచ్చిన అరుదైన వ్యాధితో మరింత కుంగిపోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన పావని తన కుమారుడిని ప్రాణాలతో రక్షించుకునేందుకు ఏం చేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో ఉంది. దీనితో స్థానిక వైఎస్సార్ సీపీ నేతల సహకారంతో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు వద్దకు తన బిడ్డను తీసుకుని వెళ్లి సమస్యను చెప్పి కన్నీటిపర్యంతమైంది. దీంతో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మానవత్వంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి తక్షణమే బాలుడికి ఆపరేషన్‌తో పాటు వైద్య చికిత్స కోసం రూ.10 లక్షలను సీఎం సహాయనిధి నుంచి మంజూరు చేయించారు. భువనపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే వాసుబాబు శనివారం పావనికి రూ.10 లక్షల ఎల్‌వోసీ ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. బిడ్డ ఆరోగ్యంపై ఆందోళన చెందవద్దని, వైద్య ఖర్చుల కోసం కంగారుపడవద్దని వాసుబాబు ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వాసుబాబుకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది.



బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నకిలీ సర్టిఫికెట్లతో టెక్నీషియన్లుగా ఉద్యోగాలు

ఇద్దరిపై ఏలూరు టూటౌన్‌లో కేసు నమోదు

ఏలూరు టౌన్: ఏలూరులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మెడికల్ కళాశాల, వైద్య విధాన పరిషత్‌లో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా, వాటిలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన ఇద్దరిపై ఏలూరు టూటౌన్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. 2022 ఆగస్టులో ఆడియో మెట్రిక్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల కాగా ఏడాదిపాటు నోటిఫికేషన్ అమల్లో ఉంటుందని, అర్హతల ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. పలుమార్లు ప్రకటనలు చేసినా ఎవరూ దరఖాస్తు చేసుకోకపోవటంతో దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు ఈ శాఖల్లోని ఉద్యోగులు అర్హత లేకున్నా నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాల్లో చేర్పించినట్లు తెలుస్తోంది. వైద్య విధాన పరిషత్‌లో ఖాళీగా ఉన్న 5 ఆడియో మెట్రిక్ టెక్నీషియన్ పోస్టులకు నకిలీ సర్టిఫికెట్లతో ఐదుగురు వ్యక్తులు దరఖాస్తు చేసుకున్నారు. ఆ శాఖలోని ఒక ఉద్యోగి కీలకంగా వ్యవహరించి ఐదుగురికి నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు వచ్చేలా చేశారని చెబుతున్నారు. దీనిపై గతంలో ఆ శాఖల ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినా వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులు ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు చెబుతున్నారు. దీనిపై వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేయటంతో ఆయన ఆదేశాలతో ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ విచారణ చేపట్టారు. కలెక్టర్ ఆదేశాలతో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పాల్‌సతీష్‌కుమార్ ప్రస్తుతం ఈ ఉద్యోగాల్లో చేరిన ఇద్దరు వ్యక్తులపై ఏలూరు టూటౌన్ స్టేషన్‌లో కేసు ఫిర్యాదు చేయగా, కేసు నమోదైంది. తాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్‌లో ఆడియో మెట్రిక్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న వీర నరేష్, చింతలపూడి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆడియో మెట్రిక్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న మిత్రానందంపై ఏలూరు టూటౌన్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. మరో ముగ్గురు నకిలీ సర్టిఫికెట్లు సమర్పించినా ఉద్యోగాల్లో చేరలేదని అధికారులు స్పష్టం చేశారు. ఇంకా ఎవరైనా నకిలీ సర్టిఫికెట్లుతో ఉద్యోగాలు పొందారా అనే కోణంలో ఆరా తీస్తున్నారు.

శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయం
కొరుకల్లు (గ్రా), కలిదిండి (మం) ఏలూరు జిల్లా

e-Procurement Tender

NIT No. P1/COE/1408/2023-1 Dt: 09.11.2023

దేవాలయ ముఖమండపం పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు, కార్యనిర్వహణాధికారి

దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్

విశాఖపట్నం మరియు హైదరాబాద్ కు సమీపంలో ఉన్న బల్క్ డ్రగ్ పరిశ్రమ ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ఈ క్రింది అర్హతలు, శారీరక దారుఢ్యం మరియు మంచి ఆరోగ్యం గల అభ్యర్థులు కావలెను.

2021 to 2023 PASSED CANDIDATES

Job Title	Qualification	Age	Stipend (P.M)
Trainee Supervisor / Graduate Apprentice	B.Sc. Chemistry	21-25 yrs	Rs. 18,000/-
	B.Pharmacy / B.Tech (Chemical)	21-25 yrs	Rs. 20,000/-
	M.Sc. (Organic Chemistry/ Analytical Chemistry)	21-25 yrs	Rs. 22,000/-
	M.Pharmacy (QA&RA)	21-25 yrs	Rs. 24,000/-

గమనిక : పైన తెలిపిన కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికేట్స్ మరియు జిరాక్స్ కాపీలను తీసుకొని ఈ క్రింది ప్రదేశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. ఎంపిక కాబడిన అభ్యర్థులు షిఫ్టులలో పనిచేయవలసి ఉంటుంది.

11-12-2023	GOVT DEGREE COLLEGE (ELURU ROAD), CHINTALAPUDI
12-12-2023	SHRI VISHNU COLLEGE OF PHARMACY BHIMAVARAM
13-12-2023	SRI YN COLLEGE (HRD CENTRE) NARASAPURAM

INTERVIEW TIME : 9.00 AM - 2.00 PM

సదుపాయములు : 1. బ్యాచిలర్స్‌కు ఉచిత వసతి 2) ఉచిత యూనిఫామ్ 3) అర్హులైన వారికి PF, ESI ఇవ్వబడును 5) భోజనం ఖర్చులో రాయితీ

వర్జీనియా రైతులను ఆదుకోవాలని వినతి

జంగారెడ్డిగూడెం: మిచాంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన వర్జీనియా రైతులను ఆదుకోవాలని వర్జీనియా రైతు సంఘం నాయకులు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ మేరకు శనివారం విజయవాడలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. రైతు నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 3, 4, 5 తేదీలలో సంభవించిన మిచాంగ్ భారీ తుపాను కారణంగా ఎస్‌ఎల్‌ఎస్ ప్రాంతంలోని వర్జీనియా పొగాకు తోటలు బాగా దెబ్బతిన్నాయన్నారు. ఈ ప్రాంతంలో 40 వేల హెక్టార్లలో పొగాకు పండిస్తూ వేలాది మంది రైతులు, లక్షలాదిమంది రైతు కూలీలు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. పంటను ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సాగు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పంట ఏపుగా ఉన్న సమయంలో తుపాను కారణంగా వచ్చిన వరదలతో కొన్ని తోటల్లో ఇసుక మేటలు వేయగా, కొన్ని నీట మునిగి తలలు నేలకు వాల్చాయన్నారు. వేసిన ఎరువు మొత్తం కొట్టుకుపోయిందని, ఈ పరిస్థితుల్లో సాగు పునరుద్ధరించాలంటే చాలా ఖర్చు అవుతుందన్నారు. గతంలో ప్రతికూల వాతావరణం వల్ల దెబ్బతిన్న పంటను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకుందని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా బ్యాంకుల నుంచి అదనపు రుణం ఇప్పించి రైతుల్ని ఈ విపత్తు నుంచి గట్టెక్కించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కరాటం రెడ్డిబాబు, పరిమి రాంబాబు, సత్రం వెంకట్రావు, వీవీఎస్ ప్రకాశరావు ఉన్నారు.



విజయవాడలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతిపత్రం అందజేస్తున్న వర్జీనియా రైతు సంఘం నాయకులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (Union Bank of India)
రీజినల్ ఆఫీస్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్ నెం.08812-230938/ 233227

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4) [illegible] ... 29.12.2023 తేదీన వెబ్‌సైట్ M/s.MSTC, Portal for E-Auction www.mstcecommerce.com ఆన్‌లైన్‌లో ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

తాడేపల్లిగూడెం బ్రాంచ్ (e-AB), ఫోన్ నెం. : 83558 05501

1. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1. మెస్సర్స్ శ్రీ కళా ఇండస్ట్రీస్, ప్రొప్రైటర్ : శ్రీమతి భూపతిరాజు చంద్ర కళావతి, ... 2. శ్రీమతి భూపతిరాజు చంద్ర కళావతి, భర్త : భూపతిరాజు సత్యనారాయణరాజు, డి.నెం.27-17-56/11ఎ, ... భీమవరం, ప.గో.జిల్లా, ఆం.ప్ర-534201. 3. శ్రీ కలిదిండి లక్ష్మీనారాయణ రాజు (హామీదారు), తండ్రి : నరసింహరాజు కలిదిండి, డి.నెం.2-120, ... ప.గో.జిల్లా-534411. 4. శ్రీ మంతెన వీర వెంకట సత్యనారాయణరాజు (హామీదారు), తండ్రి : మంతెన వెంకటరామరాజు, ఇంటి నెం.1-49-23/1, ... తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా.
బకాయిమొత్తం: రూ.1,36,31,000/- + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : [illegible] శ్రీ బాలాజీ నగర్, ప్లాట్ నెం.18 ఆర్ ఎస్ నెం.408/1సి1ఎ ... 2108 చ.అడుగులు/ 195.84 చ.మీటర్ల విస్తీర్ణం గల ... శ్రీ కలిదిండి లక్ష్మీ నారాయణ రాజు గారి పేరున ఉన్నది.
హద్దులు : తూర్పు : 20 అడుగుల వెడల్పు రోడ్ దక్షిణం : ప్లాట్ నెం.19, పడమర : సర్వే నెం.408/1 భాగం, ఉత్తరం : ప్లాట్ నెం.17

రిజర్వు ధర : రూ.68.00.000/- ధరావత్తు (10%) : రూ.6.80.000/- బిడ్ పెంపుదల : రూ.70.000/-

2. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) మెస్సర్స్ రుత్విక్ ప్రింట్ & ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, ఆర్ ఎస్ నెం.615/1, ... ఉంగుటూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ కలిదిండి లక్ష్మీ నారాయణ రాజు, మేనేజింగ్ డైరెక్టర్, మెస్సర్స్ రుత్విక్ ప్రింట్ & ప్యాక్, డి.నెం. 1-124, రైల్వే స్టేషన్ రోడ్, ఉంగుటూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. 3) శ్రీమతి కలిదిండి పద్మిని, డైరెక్టర్, మెస్సర్స్ రుత్విక్ ప్రింట్ & ప్యాక్, డి.నెం. 1-125, రైల్వే స్టేషన్ రోడ్, ఉంగుటూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.6,18,52,087.74 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తుల వివరములు: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, ఉంగుటూరు మండలం, నారాయణపురం గ్రామం మరియు పంచాయితీ, ... డి.నెం.6-71, 6-70, 6-59, ఆర్.ఎస్.నెం. 536/3, 536/1బి లో ఎ.1.68 సెంట్లు ... [illegible]
ఎ.1.68 సెంట్లు లోని ఎ.0.25 1/2 సెంట్లు విస్తీర్ణమునకు హద్దులు: ... ఎ.1.68 సెంట్లు లోని ఎ.1.42 1/2 సెంట్లు విస్తీర్ణమునకు హద్దులు: ... [illegible]

రిజర్వు ధర : రూ.72.00.000/- ధరావత్తు (10%) : రూ.7.20.000/- బిడ్ పెంపుదల : రూ.70.000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.055011980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లిగూడెం బ్రాంచ్, IFSC Code UBIN0805505

కామవరపుకోట బ్రాంచ్ , ఫోన్ నెం.: 93248 03281

3. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : శ్రీ అడపా మహేష్ అలియాస్ అడపా మహేష్ బాబు, తండ్రి : రామకృష్ణ, ... డి.నెం.2-7, ... కామవరపుకోట మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534452. 2) శ్రీమతి అడపా సత్యవేణి, భర్త : అడపా మహేష్ అలియాస్ అడపా మహేష్ బాబు, డి.నెం.2-7, ... కామవరపుకోట మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534452.
బకాయి మొత్తం : రూ.10,63,056.65 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, కామవరపుకోట మండలం, ... ఆర్.యస్.నెం.221-8 లోని 634.00 చదరపు గజములు ... [illegible]

రిజర్వు ధర : రూ.28.00.000/- ధరావత్తు (10%) : రూ.2.80.000/- బిడ్ పెంపుదల : రూ.30.000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.032811980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కామవరపుకోట బ్రాంచ్. IFSC Code UBIN0803286

నల్లజర్ల బ్రాంచ్. ఫోన్ నెం. : 89284 93768

4. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) నందమూరి శ్రీనివాస రావు, ప్లాటు నెం.308, మూడవ ఫ్లోర్, ... నల్లజర్ల, ప.గో.జిల్లా-534112. 2) శ్రీమతి నందమూరి కమల శ్రీదేవి, భర్త : నందమూరి శ్రీనివాసరావు, ప్లాటు నెం.308, మూడవ ఫ్లోర్, ... నల్లజర్ల, ప.గో. జిల్లా-534112.
బకాయిమొత్తం: రూ.12,56,092.96 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ... [illegible]

రిజర్వు ధర : రూ.18.50.000/- ధరావత్తు (10%) : రూ.1.85.000/- బిడ్ పెంపుదల : రూ.20.000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.235111980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్లజర్ల బ్రాంచ్ , IFSC Code UBIN0823511

దేవరపల్లి బ్రాంచ్. ఫోన్ నెం.: 83692 62060

5. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) మెస్సర్స్ శ్రీ సత్య ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రైటర్ : శ్రీ కురుకూరి హరీష్, ... దేవరపల్లి, ప.గో.జిల్లా-534313. ... [illegible]
బకాయి మొత్తం : రూ. 10.22.055.69 పై.+ తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ... [illegible]

రిజర్వు ధర : రూ.13.50.000/- ధరావత్తు (10%) : రూ.1.35.000/- బిడ్ పెంపుదల : రూ.15.000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం.620601980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేవరపల్లి బ్రాంచ్, IFSC Code UBIN0562068

చింతలపూడి బ్రాంచ్ . ఫోన్ నెం.: 93248 00791

6. రుణగ్రహీత(లు), కో-ఆబ్లిగెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) మెస్సర్స్ లక్ష్మీ నారాయణ ట్రేడర్స్, ... చింతలపూడి, పశ్చిమ గోదావరి జిల్లా. ... [illegible]
బకాయి మొత్తం : మెస్సర్స్ లక్ష్మీనారాయణ ట్రేడర్స్‌కు చెంది రూ.6,75,128.34 పై. మరియు శ్రీ కరిబండి రామకృష్ణ గారి (హౌసింగ్ లోన్) కు చెంది రూ.14,36,777.55 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు
స్థిరాస్తి వివరములు : ... [illegible]

రిజర్వు ధర : రూ.15.50.000/- ధరావత్తు (10%) : రూ.1.55.000/- బిడ్ పెంపుదల : రూ.15.000/-
ధరావత్తు చెల్లించు ఖాతా నెం007911980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చింతలపూడి బ్రాంచ్ , IFSC Code UBIN0800791

ఇ-వేలం తేది & సమయం : 29.12.2023 తేదీన మధ్యాహ్నం 12.00 గం.నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు
వేలం ముగిసే ముందు చివరి 10 ని. ల వ్యవధిలో వేలం వేయబడితే ఇ-వేలం యొక్క ముగింపు సమయం ప్రతి 10 ని.లకు పొడిగించబడుతుంది.

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది & సమయము : తేది.28-12-2023, సాయంత్రం గం.4-00 ల వరకు

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తులపై బాకీల్లో గల వివరములు : తెలిసినంత వరకు ఏమిలేవు

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరముల ... https://ibapi.in ... www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన రుణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 08-12-2023, ప్రదేశం : ఏలూరు సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ ONE SITTING : 10th, 12th, B.A, B.Com, B.Sc, M.Com, MBA, BBA, B.Tech., BCA, Veternery/Fisheries/ Dairy Science. (Eligible for Govt Jobs) Cont: ✆ : 73383 76874 [R-214]

■ B.Ed. & M.Ed. Management Seats are Available. Interested Candidates can contact immediately. ✆ : 98665 60317, 97048 61374 [R-201]

Real Estate

PLOT FOR SALE

■ జంగారెడ్డిగూడెం రాజుల కాలనీలో 460 చ॥గ॥ గల స్థలం బ్యాంక్‌లో తనకా ఉన్నది అమ్మకమునకు కలదు సంప్రదించండి: 93463 66952 [P-772934]

■ తాడేపల్లిగూడెం, హౌసింగ్ బోర్డు కాలనీ, నార్త్ & ఈస్ట్ కార్నర్‌లో 620 చ.గ. ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 91829 39446, 92484 46680 [B-1255403]

■ విజయవాడ YSR జంక్షన్ 1 టౌన్‌కి దగ్గరలో MSR డెవలపర్స్ వారి వెంచర్‌లో కరెంటు, తారు రోడ్డు సౌకర్యంతో వెస్ట్ బైపాస్ ఆనుకొని గజం 10,999/- ✆ 96767 80839, 96425 51617 [B-1263185]

FLAT FOR SALE

■ భీమవరం 2 టౌన్, సుబ్బారాయుడు గుడివెనుక వెస్ట్ ఫేసింగ్‌తో గృహ ప్రవేశమునకు సిద్ధముగా 2 BHK ప్రీమియం ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో కలవు. ఫోన్ : 79893 18133 [V- 2278]

HOUSE FOR SALE

■ ఏలూరు - శనివారపు పేట, దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి దగ్గరలో నూతనంగా నిర్మించున్న ఇండివిడ్యూవల్ బిల్డింగ్స్ ఈస్ట్/వెస్ట్ లతో అమ్మకమునకు కలదు. SP కన్స్ట్రక్షన్స్ సంప్ర: 9948847689 [P-202]

PLOT FOR RENT

■ స్థలం అద్దెకి ఇవ్వబడును. భీమవరం టూ కుదరవల్లి రోడ్డు పాలకోడేరు ఎంట్రన్స్ మెయిన్ రోడ్డు ప్రక్కన శ్రీరామ నగర్ లెఅవుట్ నందు 3ఫేస్ కరెంటుతో 10 సెంట్లు3 రోడ్లు కార్నర్ బిట్టు. సంప్ర: 9866734566 [P-772938]

LAND FOR SALE

■ ఊటీలో అగ్రికల్చర్ ల్యాండ్స్ కొనండి మరియు ప్రతి సంవత్సరం ఎకరానికి 10 లక్షలు,ట్యాక్స్ లేని లీజు ఆదాయం పొందండి. www.ootylands.com ఫోన్: 9944131155. [HA-13212]

■ ఏలూరు పడమర వీధి వైభవ్ టవర్స్ వెనుక 192 చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 9848961212, 9948360197 [P-232]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6379]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ (100% జెన్యూన్) సంప్ర ✆ 945 945 3338 [B-763]

BUSINESS OFFER

■ సాయినాథ్ ప్రీకాస్ట్ కాంపౌండ్ వాల్స్ ఏలూరు, మా వద్ద పోలాలకు, వెంచర్లకు ప్రహరి గోడలు రకరకాల డిజైన్లతో అతి తక్కువ సమయం తక్కువ ధరకే కట్టించబడును. సంప్ర: 94901 71873 [P-772936]

■ ప్రతి గ్రామములో బ్యాంక్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఫ్రాంఛైజ్ అవకాశము కలదు. ఇది ఉద్యోగము కాదు బిజినెస్ ఫ్రాంఛైజ్. సంప్ర: 9030318679 [P-779469]

■ స్త్రీ/పు॥ అన్ని జిల్లాల్లో జన జాగరణ ప్రోగ్రాం "నిర్వహిస్తూ నెలకు రూ. 25000/- ఆపైన ఫిక్స్‌డ్ జీతభత్యాలు పొందండి! ఫోన్. 7013544075, 7386275652 [H-793444]

Wanted

■ శ్రీ పాండురంగ మెగా ఐస్‌క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాపు) లో ప.గో.జిల్లా పాలకొల్లు టౌన్‌లో పనిక హెల్పర్స్ యువకులు కావలెను. వయస్సు 30సం॥ లోపు జీతం, వసతి+భోజనం+టిఫిన్+టి ఫ్రీ. సంప్ర: 9346621376 [P-779405]

■ కోరమండల్ మన గ్రోమోర్ సెంటర్ ఆకివీడు నందు పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత, అర్హత: ఇంటర్ /డిగ్రీ, సంప్ర: 9704789505, 8008002433 [P-772939]

■ వాంటెడ్ డ్రైవర్ శ్రీ కృష్ణ మెడికల్ లైన్స్ ఏలూరు నందు పనిచేయడానికి, వ్యాన్ డ్రైవర్ కావలెను. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర: 9246662466 [P-772937]

■ నిరుద్యోగులకు శుభవార్త GOVT(A.P) ఏలూరు జిల్లాలోని అన్ని మండల గ్రామ పంచాయితీల్లో ఇంటి నంబర్లు వెయడానికి మండలాల వారిగా ఏజెంట్లు కావలెను. సంప్ర: 8886868095 [P-772940]

■ అన్ని కులముల వారికి సంబంధములు చూపించబడును. స్త్రీలకు ఫీజు లేదు. బ్రాంచి చేయు వారు, ఏజెంట్లు, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 94920 33897, 9490416355 (W) www.rohinimarriagelines.com [B-607]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు మరియు కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725, 9666114383 [G-781733]

■ అన్‌లోడర్స్ కావలెను. 8గం॥ డ్యూటీ, వయస్సు 20-40yrs, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచి జీతం+ ESIC+PF కలవు. 9100028528, 7396128206 [G-1415]

■ రాజమండ్రి & తణుకులలో ప్రముఖ కాఫీ కంపెనీ లో పనిచేయుటకు మహిళా ప్రమోటర్స్ కావలెను. జీతం:15,000/-రోజుకు 8గం॥ 5.30am-9am, 4pm-8pm వరకు సంప్ర॥ 9030111118 [G-573]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221938]

■ తుని ప్రముఖ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 12 గంటలు. మంచి జీతం, PF, ESI కలదు. ఫోన్ : 95052 04279, 99633 72650, 86860 31666 [V-36509]

■ Work From Home to Earn No Need Experience No Fee, No Target, Free Training Class Also Plz Cont : 72860 41784 [V-797027]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788229]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి సూపర్ వైజర్స్, లేడి నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు భార్యభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-12568]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K Ph: 9160900024/ 9640400073 [HA-925]

■ జంగారెడ్డిగూడెం లోని శ్రీరామచంద్ర గ్రూపు సంస్థ లలో పనిచేయుటకు క్యాషియర్స్, కలెక్షన్ క్లర్క్స్, అకౌంటెంట్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తగిన విద్యార్హతలు, సెక్యూరిటీస్ ఇవ్వగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర: 9390357999, 9866029083 [P-192903]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్, కలకత్తా, అహ్మదాబాద్ బ్రాంచీల కొరకు 10th ఆపైన చదివిన 20-30 సం.ల వయస్సు గల వారు కస్టమర్‌కేర్ కొరకు , టెలీకాలర్స్/అడ్మిన్లు స్త్రీలు మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ: విజయవాడ. ✆ 9281452830, 9281452840. [B-1255408]

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53690, 96032 03355 [B-1206480]

■ హైదాబాదులో మా ఇంట్లోనే ఉండి వంట పనిచేయుటకు 35 సం॥లు నుండి 50 వయస్సు గల స్త్రీ కావలెను. మరియు 3 సం॥ల పాప పనులు చేయుటకు 22 నుండి 45 సం॥లు గల స్త్రీ కావలెను. ✆ : 90638 51568, 73968 44153 [R-193]

■ Wanted Floor Manager, Cashier Salas Executives, Tele Callers, Marketing Staff to Branded Jewellery Showroom, Eluru. Freshers also can apply. Intrested persons can send resumes to btqelr@gmail.com cont: 7386122448 [G-547]

■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు Recruitment Managers, Receptionist, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years Males & Females కావలెను. జీతం : 20k to 30k. Food & Accommodation కూడా కల్పించబడును. ఫోన్ : 93914 51032 [V- 797029]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల కొరకు AGM, GM, మేనేజర్స్, MM, DO, HR, PRO, సూపర్‌వైజర్స్, అడ్మిన్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్, అడ్వైజర్లు, అకౌంటెంట్స్, డ్రైవర్లు, టెలీకాలర్స్, PA/PS, VRS, రిటైర్డ్, Ex. సర్వీస్‌మెన్ మొ॥ వారు M/F కావలెను. భో+ వ+ మంచిజీతం. ✆ 94916 51122, 94918 21122 [B-1206489]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.